సుభాష్ చంద్రబోస్ దేశానికి చేసిన సేవలు మరువలేనివి

విశ్వంభర, ఎల్బీనగర్ : భారత స్వాతంత్ర్య సమర యోధుడు, సాయుధ పోరాట యోధుడు నేతాజీ సుభాష్ చంద్రబోస్ దేశానికి చేసిన సేవలు మరువలేనివి అని వి3 న్యూస్ ఛానెల్, విశ్వంభర దినపత్రిక చైర్మన్ డా. కాచం సత్యనారాయణ అన్నారు. శుక్రవారం సుభాష్ చంద్రబోస్ జయంతి సందర్భంగా ఎల్బీనగర్ లోని మహనీయుల విగ్రహాల వద్ద ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కాచం సత్యనారాయణ మాట్లాడుతూ సాయుధ పోరాటం ద్వారా ఆంగ్లేయులను దేశం నుంచి తరిమి కొట్టవచ్చునని నమ్మి, అది ఆచరణలో పెట్టినాదని అన్నారు.

గాంధీ యొక్క అహింసావాదం మాత్రమే స్వాతంత్ర్య సాధనకు సరిపోదని, పోరుబాట కూడా ముఖ్యమని బోసు భావన గా ఉండేదని అన్నారు. ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ (ఆల్ ఇండియా యూత్ లీగ్) అనే రాజకీయ పార్టీని కూడా స్థాపించడం జరిగిందని తెలిపారు. ఈయనను ఆంగ్లేయులు దాదాపు 11 సార్లు కారాగారంలో నిర్బంధించారు అని 1939లో రెండవ ప్రపంచ యుద్ధం సమయంలో ఆంగ్లేయులను దెబ్బ తీయటానికి బోసు దీన్ని ఒక సువర్ణవకాశంగా భావించాడు. యుద్ధం ప్రారంభం కాగానే ఆంగ్లేయులపై పోరాడేందుకు కూటమి ఏర్పాటు చేసే ఉద్దేశంతో రష్యా, జర్మనీ, జపాను దేశాలలో పర్యటించాడు. జపాను సహాయంతో భారత యుద్ధ ఖైదీలు, రబ్బరు తోట కూలీలు, ఔత్సాహికులతో భారత జాతీయ సైన్యాన్ని ఏర్పాటు చేశాడు. జపాను ప్రభుత్వం అందించిన సైనిక, ఆర్థిక, దౌత్య సహకారాలతో సింగపూర్ లో ఆజాద్ హింద్ ప్రభుత్వాన్ని ఏర్పరచాడు. మరణం ఇప్పటికీ ఒక రహస్యంగా మిగిలిపోయింది అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆడాల రమేష్, కొత్త రవి, గజవెల్లి గురుమూర్తి, పురేందర్, కాచం ఏక్ సాయి, శ్రీధర్, నవీన్, రాజు, ఆరెంపులు నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

చదువే విద్యార్థి భవిష్యత్తును నిలబెడుతుంది

- ప్రిన్సిపాల్ అనురాధ

విశ్వంభర, సరూర్ నగర్ : చదువే విద్యార్థి భవిష్యత్తును నిలబెడుతుంది అని సరూర్ నగర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ అనురాధ అన్నారు. ఇంటర్మీడియట్ డైరెక్టర్ (తెలంగాణ) యొక్క సూచనతో మెగా పేరెంట్ టీచర్ సమావేశ నిర్వహించడం జరిగిందని తెలిపారు. గతంలో ఈ కళాశాలలో విద్యను అభ్యసించి ప్రస్తుతం ఉన్నత స్థానాల్లో ఉన్న ఐదుగురు పూర్వ విద్యార్థులకు సంబంధించి "వాల్ ఆఫ్ ఫేమ్" ను తయారుచేసి, వారిని కళాశాలకు ఆహ్వానించి వారి యొక్క అనుభవాలను,సూచనలను విద్యార్థుల తల్లిదండ్రులకు తెలియపరచడం జరిగింది అని అన్నారు. ఆ ఐదుగురిని కళాశాల తరపున ఘనంగా సన్మానించడం జరిగినది. విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధిలో లెక్చరర్లది ఎంత ప్రాధాన్యత ఉంటుందో, తల్లిదండ్రులది కూడా అంతే ప్రాముఖ్యత ఉంటుందనీ అని అన్నారు . తల్లిదండ్రులు ఎల్లప్పుడూ కళాశాలను సందర్శిస్తూ వారి పిల్లల ప్రోగ్రెస్ ను గురించి తెలుసుకొని,కావాల్సిన తగు సూచనలను సలహాలను ఇవ్వవలెనని తెలియజేశారు.

అవినాష్ డీగ్రీ కాలేజీలో వ్యాస రచన పోటీలు

విశ్వంభర, ఎల్బీనగర్ : సావిత్రి బాయి పూలే ఎడ్యుకేషన్ ట్రస్ట్, తెలంగాణ రాష్ట్ర శరీర అవయవ దానం సంగం సంయుక్త ఆధ్వర్యంలో ఎల్ బి. నగర్ లో ని అవినాష్ డీగ్రీ కాలేజీ లో బాల, బాలికలకు,భారత దేశ తొలి ఉపాధ్యాయురాలు సావిత్రి బాయి పూలే జయంతి సందర్భంగా వ్యాస రచన పోటీలు నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా మొదటి విజేత విద్యార్థికి వేయి రూపాయలు, రెండవవిజేత కు అయిదు వందల రూపాయలు క్యాష్ అవార్డు మిగతా పాల్గొన విద్యార్థులకు ప్రశంశ పత్రాలు అందచేయడం జరిగింది. ఈ నగదు పురస్కారం .సి. ఇందిర ట్రస్ట్ సభ్యురాలు అందచేశారు.ఈ సందర్భంగా ఇంటర్ నేషనల్ వాకర్స్ క్లబ్ గవర్నర్ (301) గంగాధర్ రెడ్డి మాట్లాడుతూ బాల బాలికలు సమాజంలో ఉన్నతులుగా రాణించాలని సావిత్రి బాయి పూలే ఆశయాలను నెరవేర్చాలని పిలుపు నిచ్చారు. తెలంగాణ రాష్ట్ర శరీర అవయవ దానం సంఘ గౌరవ అధ్యక్షులు యస్. రామ చంద్ర రావు మాట్లాడుతూ గూడూరు సీతా మహా లక్ష్మి ఆధ్వర్యంలో సావిత్రి బాయి పూలే ఎడ్యుకేషనల్ ట్రస్ట్ ఎంతో మంది నీరు పేద విద్యార్థులకు ట్రస్ట్ ద్వారా ఆర్థిక సహాయం అందచేయడం జరుగుతుంది అని తెలిపారు.ఈ కార్యక్రమం లో కళా శాల ప్రిన్సిపాల్ నీతు సచదేవ్, ప్రసూన రెడ్డి, కోఆర్డినేటర్స్ రాధిక, సొరబ్ రౌత్ పాల్గొన్నారు.

మధు యాష్కీ గౌడ్‌కి తెలంగాణ నిరుద్యోగ దివ్యాంగ సంఘం వినతి

విశ్వంభర, ఎల్బీనగర్ : తెలంగాణ నిరుద్యోగ దివ్యాంగ సంఘం ప్రతినిధులు టిపిసిసి ప్రచార కమిటీ చైర్మన్, మాజీ ఎంపీ మధు యాష్కీ గౌడ్ ని కలిసి తమ సమస్యలను వివరించారు. ప్రభుత్వ ఉద్యోగాలలో తమకు నాలుగు శాతం రిజర్వేషన్లను అమలు చేసేలా చూడాలని కోరారు. పోలీస్, ఆర్టీసీ తదితర సంస్థలలో నియామకాలలో తమకు 4 శాతం రిజర్వేషన్ అమలు జరిగేలా ప్రభుత్వంతో మాట్లాడాలని కోరారు. మధుయాష్కి స్పందిస్తూ ప్రభుత్వంతో మాట్లాడుతామని పేర్కొన్నారు.

50 మంది అంగన్వాడి పిల్లలకు సామూహిక అక్షరాభ్యాసం

విశ్వంభర, సరూర్ నగర్ : వసంతి పంచమి సందర్భంగా వాసవి మాత ఆలయంలో అష్టలక్ష్మీ మహిళా మండలి ఆధ్వర్యంలో శుక్రవారం 50 అంగన్వాడీ పిల్లలకు సామూహిక అక్షరాభ్యాసం చేయించారు. చిన్నారులు అందరికీ కూడా సరస్వతి మాత ఆశీస్సులు ఉండాలని, ఉన్నత చదువులు అభ్యసించాలని, భవిష్యత్తులో అత్యున్నత స్థాయికి చేరుకోవాలని కోరుకుంటూ ఈ కార్యక్రమాన్ని చేపట్టామని మహిళా మండలి అధ్యక్షురాలు సుజాత తెలిపారు. ఈ కార్యక్రమంలో అష్టలక్ష్మి మహిళా మండలి కార్యదర్శి డాక్టర్ ప్రణవి శ్రీరామ్, కోశాధికారి వెంపటి జ్యోతి, రాష్ట్ర కాంగ్రెస్ సీనియర్ నాయకులు చిలుక మధుర ఉపేందర్ రెడ్డి, ఆర్యవైశ్య సంఘం కార్యదర్శి శ్రీధర్, సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ ట్రెజరర్ లక్ష్మయ్య ఇంకా మహిళా మండలి ఈసీ మెంబర్లు,సభ్యులు పాల్గొన్నారు.

ధర్మ రక్షణ సభను విజయవంతం చేద్దాం: బి బి ఆర్ వేణు

విశ్వంభర, సరూర్ నగర్ : బంగ్లాదేశ్, రోహింగ్యా ముస్లిం చొరబాటుదారులను అరెస్ట్ చేసి తిప్పి పంపాలని కోరుతూ బాలాపూర్ లో భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి సహకారంతో నిర్వహించే "ధర్మ రక్షణ సభ " ను విజయవంతం చేద్దామని తెలంగాణ రాష్ట్ర బిజెపి ఓబీసీ మోర్చా అధికార ప్రతినిధి, మీడియా ఇంచార్జ్ బిబిఆర్ వేణు అన్నారు. శుక్రవారం ఆర్కే పురం లోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ నెల 24 తేదీ శనివారం బాలాపూర్ గణేష్ చౌక్ వద్ద మధ్యాహ్నం 2 గంటలకు నిర్వహించే సభకు ఆర్కే పురం, ఎన్టీఆర్ నగర్ ల నుండి పెద్ద సంఖ్యలో హాజరై హిందువుల ఐక్యతను చాటుదామని తెలిపారు. గత కొన్ని సంవత్సరాలుగా అక్రమంగా ఉంటూ రోహింగ్యాలు చేస్తున్నటువంటి యాంటీ ఇండియన్ టెర్రరిస్ట్ యాక్టివిటీస్ నుంచి కాపాడుకోవాల్సిన సమయం ఆసన్నమైనదని అన్నారు. దేశంలోని హిందూ ధర్మాన్ని వ్యతిరేకిస్తున్న పార్టీలకు, సంస్థలకు బుద్ధి చెప్పాల్సిన సమయం ఆసన్నమైనదని అన్నారు. ఈ సభ ప్రారంభం మాత్రమేనని రాబోయే కాలంలో దేశవ్యాప్తంగా, రాష్ట్రవ్యాప్తంగా ప్రతి ఒక్క చోట సభలు నిర్వహించి హిందువులను ఏకం చేస్తామని తెలిపారు. హిందూ ధర్మాన్ని అనగా దొక్కలన్నీ చూస్తున్న వారిని ఏ మతస్తులైన హిందూ ధర్మానికి దేశ ద్రోహానికి పాల్పడుతున్న ప్రతి ఒక్కరిని తరిమి తరిమి కొడతామని ఆయన హెచ్చరించారు. పార్టీలకు అతీతంగా పాల్గొని సభను విజయవంతం చేద్దాం అని అన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీకాంత్ యాదవ్, విజేందర్, భూపతి, రాజశేఖర్ రెడ్డి, హనుమంత్, చైతన్య కుమార్, శివ , నవీన్, రాకేశ్ తదితరులు పాల్గొన్నారు.



పట్టుదలతో చదివి భవిష్యత్తుకు బంగారు బాట వేసుకోవాలి

– టి.జి.ఐ.ఐ.సి చైర్ పర్సన్ నిర్మల జగ్గారెడ్డి, కలెక్టర్ ప్రావీణ్య

విశ్వంభర, సంగారెడ్డి : సంగారెడ్డి పట్టణం లోమహాత్మా జ్యోతి బాపూలే బిసీ వెల్ఫేర్ గురుకుల పాఠశాల అదనపు తరగతి గదుల ప్రారంభం, డైనింగ్ హాల్ శంకుస్థాపన లో పాల్గొన్న టీజిఐఐసి చైర్ పర్సన్ నిర్మలా జగ్గారెడ్డి, కలెక్టర్ ప్రావీణ్యసంగారెడ్డి పట్టణంలోని మహాత్మ జ్యోతిబాపూలే వెనుకబడిన తరగతుల సంక్షేమ గురుకుల పాఠశాలలో విద్యార్థులకు మెరుగైన మౌలిక వసతులు కల్పించాలనే ఉద్దేశంతో రూ.22 లక్షల వ్యయంతో నిర్మించిన మూడు అదనపు తరగతి గదులను జిల్లా కలెక్టర్ ప్రావీణ్య, టి.జి.ఐ.ఐ.సి చైర్పర్సన్ నిర్మల జయప్రకాశ్ రెడ్డి శుక్రవారం ప్రారంభించారు. అదేవిధంగా రూ.24 లక్షలతో నిర్మించనున్న డైనింగ్ హాల్‌కు శంకుస్థాపన చేశారు.పాఠశాల భవనానికి రూ.14.5 లక్షల వ్యయంతో ప్రత్యేక మరమ్మత్తులు చేసినట్లు తెలిపారు.ఈ సందర్భంగా టి.జి.ఐ.ఐ.సి చైర్పర్సన్ నిర్మల జయప్రకాశ్ రెడ్డి మాట్లాడుతూ, విద్యార్థుల కోసం ముఖ్యమంత్రి ఏది అడిగినా కాదనకుండా అవసరమైన అన్ని సదుపాయాలు కల్పిస్తున్నారని తెలిపారు. గురుకులాల్లో నాణ్యమైన విద్యతో పాటుఅవసరమైన అన్ని మౌలిక వసతులు అందిస్తున్నామని చెప్పారు.విద్యతోనే సామాజిక మార్పు సాధ్యమవుతుందన్నారు. విద్యార్థులు పెద్ద కలలు కనాలని, వాటిని సాధించేందుకు పట్టుదలతో చదివి భవిష్యత్తుకు బంగారు బాట వేసుకోవాలని సూచించారు. విద్యార్థుల్లో ఆరోగ్యకరమైన పోటీ భావన ఉండాలని అన్నారు. పదవ తరగతికి మాత్రమే కాకుండా అన్ని తరగతులకు ప్రత్యేక తరగతులు నిర్వహించాలని, ప్రతి తరగతిలో పది మంది విద్యార్థులతో గ్రూపులు ఏర్పాటు చేసి సబ్జెక్టులపై గ్రూప్ డిస్కషన్ నిర్వహించేలా ఉపాధ్యాయులు చొరవ చూపాలని సూచించారు.ప్రభుత్వం అందిస్తున్న సదుపాయాలను పూర్తిగా సద్వినియోగం చేసుకుని విద్యార్థులు ఉన్నతంగా ఎదగాలని ఆకాంక్షించారు. అన్ని రంగాల్లో ఈ పాఠశాల నంబర్ వన్ స్థానంలో నిలవాలని ఆమె కోరారు.ఈ సందర్భంగా పాఠశాల సైన్స్ ల్యాబ్‌కు అవసరమైన పరికరాల కొనుగోలుకు నిధులు మంజూరు చేయాలని పాఠశాల ప్రిన్సిపల్ ధనరాజ్ కోరారు. ఇందుకు లక్ష రూపాయలకు పైగా ఖర్చు అవుతుందని తెలియజేయగా, వాసవి మా ఇల్లు ఎన్జీవో అర్బనైజేషన్* తరపున అధ్యక్షుడు, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ అనంత తోపాజీ కిషన్ సైన్స్ ల్యాబ్‌కు అవసరమైన పరికరాల కొనుగోలుకు కావాల్సిన మొత్తం నిధులను అందజేస్తామని ప్రకటించారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, నాణ్యమైన విద్య, మెరుగైన మౌలిక వసతులతో పాటు క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం ఉంటే ఏ లక్ష్యమైనా సాధించవచ్చన్నారు. కష్టపడి చదివి ఉన్నత స్థాయికి చేరి కుటుంబానికి, సమాజానికి గర్వకారణంగా నిలవాలని సూచించారు. విద్యార్థులు తమలోని ప్రతిభను గుర్తించి ప్రతి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలనిఅన్నారు. చాలామంది విద్యార్థులకు సబ్జెక్టులపై అవగాహన ఉన్నప్పటికీ, ఆత్మవిశ్వాసంతో వ్యక్తపరచలేకపోతున్నారని పేర్కొన్నారు. కాన్ఫిడెన్స్‌తో చదవడం ఎంతో అవసరమన్నారు. విద్యతో పాటు సామాజిక, నైతిక విలువలను కూడా విద్యార్థులకు నేర్పాలని ఉపాధ్యాయులకు సూచించారు. అదేవిధంగా విద్యార్థుల వ్యక్తిత్వ వికాసానికిఉపాధ్యాయులు నిరంతరం చేయూతనివ్వాలని సూచించారు.అదనపు తరగతి గదుల నిర్మాణాన్ని మూడు నెలల్లోపు పూర్తి చేసినట్లు, అలాగే డైనింగ్ హాల్ నిర్మాణాన్ని ఒకటి / రెండు నెలల లోపు పూర్తి చేసి అందించాలని పంచాయతీరాజ్ డీఈ దీపక్‌ను జిల్లా కలెక్టర్ ఆదేశించారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ టీ పిసిసి ప్రధాన కార్యదర్శి తోపాజి అనంత్ కిషన్ , సంగారెడ్డి మార్కెట్ చైర్మన్ రామచంద్ర నాయక్, ఆర్‌సీఓ రాజేశం, పాఠశాల ప్రిన్సిపల్ ధనరాజ్, పంచాయతీరాజ్ డీఈ దీపక్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, ఇతర ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

31న నిరుద్యోగుల సింహగర్జనకు సీపీఐ(ఎం) మద్దతు: జాన్ వెస్లీ

విశ్వంభర, హైదరాబాద్ : జాబ్ నోటిఫికేషన్లు విడుదల చేయాలనే డిమాండ్‌తో ఈ నెల 31న ఇందిరా పార్కు వద్ద తెలంగాణ నిరుద్యోగ జేఏసీ (జాయింట్ యాక్షన్ కమిటీ) చేపట్టనున్న నిరుద్యోగుల సింహగర్జనకు మద్దతు తెలుపుతున్నట్లు సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ ప్రకటించారు. దీనికి సంబంధించిన పోస్టర్‌ను శుక్రవారం హైదరాబాదులోని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యాలయం (ఎంబీ భవన్)లో ఆవిష్కరించారు.ఈ సందర్భంగా జాన్ వెస్లీ మాట్లాడుతూ...కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన ఏడాదిలోనే రెండు లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తామని చెప్పి ఆ మాట నిలబెట్టుకోలేదని విమర్శించారు. ప్రతి ఏడాది విడుదల చేస్తామన్న జాబ్ క్యాలెండర్ (ఉద్యోగ పట్టిక) ప్రస్తావనే లేదని అన్నారు.పోస్టులు భర్తీ చేస్తారనే ఆశతో విద్యార్థులు కోచింగ్‌లకు వెళ్తూ, స్టడీ హాళ్లలో రేయింబవళ్లు చదువుతున్నారని తెలిపారు. కానీ నోటిఫికేషన్లు రాకపోవడంతో వారు నైరాశ్యంలోకి కూరుకుపోతున్నారని, ఆర్థిక ఇబ్బందులు కూడా ఎదుర్కొంటున్నారని వాపోయారు. ప్రభుత్వం ఇస్తామన్ననిరుద్యోగ భృతి ఏమైందని ప్రశ్నించారు.ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు ప్రతి ఏడాది జాబ్ క్యాలెండర్ విడుదల చేయాలని, ప్రభుత్వ శాఖల్లో ఉన్న ఖాళీలను వెంటనే భర్తీ చేయాలని డిమాండ్ చేశారు .ఈ కార్యక్రమంలో డీవైఎఫ్ ఐ రాష్ట్ర అధ్యక్షుడు కోట రమేశ్, ఎస్ఎఫ్ఐ నగర కార్యదర్శి అశోక్ రెడ్డి, సీపీఐ(ఎం) నాయకులు ఉడుత రవీందర్, విజయ్ కుమార్, నిరుద్యోగ జేఏసీ నేతలు మోతీలాల్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

సిపిఆర్ శిక్షణ ఉద్యమం ప్రారంభం

విశ్వంభర, హైదరాబాద్ : కంజర్ల విజయలక్ష్మి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సిపిఆర్ శిక్షణ ఉద్యమం ప్రారంభోత్సవ కార్యక్రమానికి టీపీసీసీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ కార్యక్రమంలో జూబ్లీ హిల్స్ ఎమ్మెల్యే నవీన్ యాదవ్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా మహేష్ కుమార్ గౌడ్ గారు జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని అధికారికంగా ప్రారంభించారు. అనంతరం జెండా ఊపి శిక్షణకు సంబంధించిన వాహనాలను ప్రారంభించారు.సిపిఆర్ శిక్షణ ద్వారా ప్రజల ప్రాణాలను కాపాడే అవగాహన పెంపొందించాలన్న ఉద్దేశంతో చేపట్టిన ఈ ఉద్యమం అభినందనీయమని ఆయన పేర్కొన్నారు.

ఇది 'లీకుల' ప్రభుత్వం : కేటీఆర్

విశ్వంభర, తెలంగాణ బ్యూరో : కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను తప్పుదోవ పట్టించేందుకు 'కాలక్షేప కథాచిత్రాలు' నడుపుతోందని మాజీ మంత్రి, బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ ధ్వజమెత్తారు. ఫోన్ ట్యాపింగ్ కేసులో సెట్ విచారణ ముగిసిన అనంతరం తెలంగాణ భవన్‌లో ఆయన మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా ప్రభుత్వంపై, సిట్ తీరుపై ఆయన నిప్పులు చెరిగారు. విచారణ గదిలో ఆరుగురు అధికారుల మధ్య జరిగిన విషయాలు బయటకు ఎలా వస్తున్నాయని కేటీఆర్ ప్రశ్నించారు. "ఇది లీకు వీరుల ప్రభుత్వం. విచారణలో ఏమీ లేకపోయినా, బయటకు మాత్రం ఏదో జరిగిపోతోందని తప్పుడు లీకులు ఇస్తున్నారు. హీరోయిన్ల పేర్లు వాడుతూ మా వ్యక్తిత్వ హననానికి పాల్పడుతున్నారు. ఇదే విషయం అధికారులను అడిగితే.. తాము మీడియాకు ఏమీ చెప్పలేదని నీళ్లు నములుతున్నారు" అని ఆయన విమర్శించారు.పాత ప్రశ్నలనే అడుగుతూ వేధిస్తున్నారని, విచారణ పేరుతో సమయం వృథా చేస్తున్నారని కేటీఆర్ ఆరోపించారు. "మీకు ఏ నటులు ఫిర్యాదు చేశారు?" అని ప్రశ్నిస్తే అధికారులు సమాధానం చెప్పలేకపోయారని తెలిపారు. "ఇవాళ్టి విచారణలో నేను తప్ప ఏ 'రావూ' లేరు.. నన్ను ఎవరితోనూ కలిపి విచారించలేదు" అని స్పష్టం చేశారు.

బొగ్గు కుంభకోణంపై చర్యలేవి?

రాష్ట్రంలో జరుగుతున్న అక్రమాలపై ప్రభుత్వం మౌనంగా ఉందని కేటీఆర్ విమర్శించారు. హరీష్ రావు ఆధారాలతో సహా బయటపెట్టిన సింగరేణి టెండర్ల అక్రమాలపై చర్యలు ఎందుకు లేవని ప్రశ్నించారు. బొగ్గు కుంభకోణంలో సీఎం రేవంత్ రెడ్డి బావమరిదే 'కింగ్ పిన్' అని, ఆయనపై చర్యలు తీసుకునే దమ్ము ప్రభుత్వానికి ఉందా? అని సవాల్ విసిరారు. "ఇప్పుడు మా ఫోన్లు ట్యాప్ అవ్వట్లేదా? అని అడిగితే అధికారులు మౌనం వహిస్తున్నారు" అని ఎద్దేవా చేశారు. ఎన్నిసార్లు విచారణ పేరుతో వేధించినా తట్టుకుంటామన్నారు. ప్రతిపక్షంగా ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తూనే ఉంటామని.. ఎవరికీ భయపడే ప్రసక్తే లేదని కేటీఆర్ స్పష్టం చేశారు.

బహుదూర్పుర డిప్యూటీ ఈవో పామ్యా నాయక్ ను మర్యాదపూర్వకంగా కలిసి డైరీ, క్యాలెండర్ ను అందజేసిన పి ఆర్ టి యుటిఎస్ జిల్లా నాయకులు మందడి వెంకట్ రెడ్డి, నాగేశ్వరరావు, విజయ కుమార్ రెడ్డి మరియు బహదూర్పుర మండల నాయకులు మేరాజ్ సుల్తానా, అజార్ జహాన్ తదితరులు పాల్గొన్నారు.

(విశ్వంభర, మలక్ పేట్)

నేతాజీ సుభాష్ చంద్రబోస్ కు ఘన నివాళులు

విశ్వంభర, బంజారాహిల్స్ : నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతిని పురస్కరించుకొని బంజారాహిల్స్ లోని తెలంగాణ జాగృతి ప్రధాన కార్యాలయంలో ఘనంగా నివాళి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత పాల్గొని నేతాజీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ నేతలు, జాగృతి నాయకులు కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ నేతలతో సమావేశం నిర్వహించిన కవిత, అండమాన్-నికోబార్ దీవులకు "అజాద్ హిందూ" పేరు పెట్టాలన్న డిమాండ్‌కు తెలంగాణ జాగృతి మద్దతు తెలుపుతుందని ప్రకటించారు. ఈ డిమాండ్‌కు మద్దతుగా జనవరి 26న దేశవ్యాప్తంగా హ్యాష్‌ట్యాగ్ ఉద్యమం నిర్వహిస్తామని, దీనిపై ప్రధానికి లేఖ కూడా రాస్తున్నామని తెలిపారు. నేతాజీ స్వాతంత్ర పోరాటంలో చేసిన సేవలు చిరస్మరణీయమని, అజాద్ హిందూ ఫౌజ్ స్థాపన ద్వారా బ్రిటీష్ పాలనకు వ్యతిరేకంగా ప్రపంచ మద్దతు కూడగట్టారని కవిత పేర్కొన్నారు. మహిళలకు సైన్యంలో అవకాశం కల్పించిన తొలి నాయకుడు నేతాజీనేనని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో జాగృతి నాయకులు, ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ ప్రతినిధులు, విద్యార్థులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

బహుదూర్పుర డిప్యూటీ ఈవో పామ్యా నాయక్ ను మర్యాదపూర్వకంగా కలిసి డైరీ, క్యాలెండర్ ను అందజేసిన పి ఆర్ టి యుటిఎస్ జిల్లా నాయకులు మందడి వెంకట్ రెడ్డి, నాగేశ్వరరావు, విజయ కుమార్ రెడ్డి మరియు బహదూర్పుర మండల నాయకులు మేరాజ్ సుల్తానా, అజార్ జహాన్ తదితరులు పాల్గొన్నారు.

(విశ్వంభర, మలక్ పేట్)